


## సరస్వతీ దేవి పూజలో ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్‌చెరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** వసంత పంచమి పురస్కరించుకొని బెంగాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 25 సంవత్సరాలుగా స్థానిక బెంగాలీలు వసంత పంచమి పురస్కరించుకొని సరస్వతి దేవి పూజలు నిర్వహించడం ఆనవాయితిగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్ సి పురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, దశరథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి


తొలగించిన ఉపాధి హామీ పథకం రోడ్డు

**హత్నూర ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే దారిని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని హత్నూర గ్రామ రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. గ్రామం నుండి అల్వాయి చెరువు పంట పొలాలకు వెళ్లడానికి గత పది సంవత్సరాల క్రితం ఉపాధి హామీ పథ కం ద్వారా నక్షబాటలో, ఉపాధి హామీ పథకంలో రోడ్డు వేయడం జరిగిందని అన్నారు. అప్పటినుంచి ఈ రోడ్డును ఉపయోగించుకొంటున్నామని, వారం రోజుల క్రితం రోడ్డు పక్కన పొలం గల వ్యక్తి రోడ్డు ను తొలగించాడని, ఇదే విషయంపై హత్నూర తాసిల్దార్ కు ఫిర్యాదు చేశామని స్థానిక రైతులు తెలి పారు.ప్రభుత్వ నిధులతో వేసిన రోడ్డును తొలగించిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని హత్నూర గ్రామ రైతులు కోరుతున్నారు.


రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

## వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి : కలెక్టర్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. రామాయంపేట సి.హెచ్.సిను కలెక్టర్ ఆదివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని మందులు అందించే గది, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్‌రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఔషద నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన, బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట వైద్యాధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మాల ఉద్యోగుల సమావేశం

### హాజరైన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి


ఫోటో రైటప్, ఎస్ ఆర్ డి 10 : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా మాల ఉద్యోగుల సంఘం ప్రథమ వార్షికోత్సవ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఏనాడు కార్యాచరణ చేపట్టలేదని అన్నారు. మాలలకు దక్కవలసిన గౌరవం దక్కడం లేదని అన్నారు. మాలల ఐక్యత గురించే సభలు సమావేశాలు ఏర్పాటు చేశా మని గుర్తు చేశారు. సమావేశంలో మల్లేపల్లి లక్ష్మయ్య, మా ల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బక్కన్న, గౌరవ అధ్యక్షులు విజయరావు, అనంతయ్య నాగయ్య రాజు, నర్సింలు మొగులయ్య, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవే టు సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు, వెయ్యి గొంతులను జయప్రదం చేద్దాం


బెజ్జంకిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**బెజ్జంకి/చిన్నకోడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 7న ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదారాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు, వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద హలో మాదిగ ఛలో హైదారాబాద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాదిగ, మాదిగ ఉపకులాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తాడిచెట్టు భూమయ్య, కనగండ్ల శంకర్, మోదుంపల్లి రాజు, బోనగరి అనందం, బోనగిరి చంద్రయ్య, లింగాల బాబు, కొంపెల్లి రాజు, మంకాల బాలయ్య, అంతయ్య, బోనగిరికొత్త రాజు, లింగాల శ్రీనివాస్, బోనగిరి ప్రభాకర్, బిగుళ్ల సుదర్శన్, చిలుముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హైదారాబాద్‌లో ఈనెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ ఆదిగ తలపెట్టిన లక్ష డప్పులు,వేయి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పిలుపునిచ్చారు. ఛలో హైదారాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముద్రించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రం లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, చిన్నకోడూరు అరుంధతి సంఘం నాయకులు జేరిపోతుల లక్ష్మణ్, మల్లిగారి రంగరాజం, జంగపల్లి రాజు, అరుణ్, కొట్టేపల్లి పర్శరాములు, మేడిపల్లి రంజిత్, రామంచ మురళి,జేరిపోతుల యాదగిరి, జంగపల్లి శ్రీనివాస్, బబ్బురు కనకయ్య, బబ్బురు గణేష్, మన్నె అనంద్,నాగరాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.


చిన్నకోడూరులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# ఏడుపాయల్లో భక్తులకు భద్రత కరువు!

**బంగారు, వెండి ఆభరణాలు చోరీ**

**సిసి కెమెరాలు, ఔట్ పోస్ట్ ఉన్నా ఆగని దొంగతనాలు**

**6 నెలలుగా ఇదే తంతు.. పట్టించుకోని అధికారులు**



గుర్తు తెలియని దుండగులు హుండీని ఎత్తుకెళ్ళిన దృశ్యం (ఫైల్)

**పాపన్నపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లిగా విరాజిల్లుతున్న అమ్మవారికి తమ కోరికలు తీర్చేకునేందుకు విచ్చేస్తున్న భక్తులు నిలువు దోపిడికి గురవుతున్నా పోలీసుల పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రసిద్ధ పర్యాటక పుణ్య క్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి విచ్చేసిన భక్తులకు దొంగల భయం పట్టుకుంది. గత ఆరు మాసాలుగా వరుస చోరీలు జరగడమే ఇందుకు కాక ఆలయ హుండీనే దుండగులు ఎత్తుకెళ్లి సొమ్మును తస్కరించుకుని పోయినా ఆలయ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించి కొంత మేరకే సొమ్ము చోరీకి గురైందదని ఫిర్యాదు చేయడం ఆలయ అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనం కాగా మరో పక్క అమ్మవారి దర్శనానికి ఆలయానికి వచ్చిన భక్తులకు దోపిడీ దొంగల భయం వెంటాడుతోంది. గత ఆరు మాసాలుగా వరుసగా నాలుగు దొంగతనాలు జరిగి బంగారు, వెండి ఆభరణాలు తస్కరించుకుని పోయినట్లు ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టింపు లేకుండా వ్యవహరించడం మూలంగా దుంగులకు పోలీసులే వత్తాసు పలుకుతున్నారన్న అపవాదులు వెల్లువెత్తుతున్నాయి. ఆగస్టు 8న కొందరు దుండగులు ఏకంగా ఆలయ గ్రిల్స్‌ను తొలగించి ఆలయ మంటపంలోని 3 హుండీలను ఎత్తుకెళ్లి అటవీ ప్రాంతంలో హుండీలను పగులకొట్టి భక్తులు సమర్పించుకున్న ఆభరణాలు, నగదును దోచుకుపోయారు. అంతకు ముందు రెవిన్యూ గెస్ట్ హౌజ్ వద్ద గల వసతి గృహంలలోఉ నిద్రిస్తున్న మహిళల వద్ద ఉన్న ఆభరణాలు దొంగతనం చేసుకుపోయారు ఆదే మాసంలో శుక్రవారం రోజున మంద లావణ్య వసతి గృహంలో మొక్కులు చెల్లించేందుకు వచ్చిన భాగ్యనగరం మహిళా భక్తులు నిద్రస్తున్న సమయంలో మహిళల కాళ్ల పట్టిలతో పాటు హ్యాండ్ బ్యాగులో దాచుకున్న 4 వేల రూపాయలు దోపిడికి గురవగా భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేకుండా పోయింది. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి శుక్ర, శని, ఆదివాలు అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నట్లు గ్రహించిన దుండగులు తమ చేతివాటాన్ని ఆయా రోజుల్లో యదేశ్చగా కానిచ్చేస్తున్నారు. శుక్రవారం రాత్రి బాగయ్య సత్రంలో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు సొత్తును దోచుకెళ్లారని తెలిసింది. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకుపోగా తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

**సీసీ కెమెరాలు ఉన్నా పనితనం సున్నా..**

పుణ్యక్షేత్రంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, చోరీలు జరిగిన ఇట్టే దుండగులను గుర్తించవచ్చని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా ఆ సీసీ కెమెరాల పనితనం సున్నాగా ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు. నాణ్యత గల సీసీ కెమెరాలు బిగించకపోవడమే కాకుండా వసతి గృహాలకు తలుపులు, గడియలు సరిగ్గా లేక పోవడంతో దుండగులు చోరీ చేయడానికి ఆస్కారాలు ఉన్నాయి. నాణ్యమైన సీసీ కెమెరాలు లేకపోవడంతో చోరీ చేసిన సంఘట చిత్రాలు గుర్తించలేని స్థితిలో రికార్డు అవుతున్నాయన్న విమర్శలు వినవస్తున్నాయి.

**లాకర్ సదుపాయం కల్పించడం..**

సధూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు లాకర్ సదుపాయం కల్పిస్తే భక్తులు తమ విలువైన సమాగ్రిని, ఆభరణాలను భద్రంగా దాచుకునే అవకాశాలు ఉంటాయి. లాకర్ల సదుపాయంతో భక్తులు సొమ్ము దోపిడీకి గురికాకుండా ఉంటాయని ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు. ఆలయ అధికారులు భక్తుల కోసం లాకర్ సదుపాయలను ఏర్పాటు చేయాలని భక్తులు ఆలయ అధికారులకు సూచిస్తున్నారు.

# కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి


రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**చేర్యాల,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫ్లెక్సీకి రెండు రోజుల క్రితం చెప్పుల దండ వేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు.అనంతరం పోలీస్‌స్టేషన్ ముందు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు, విద్వేషాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిపిలు ఉల్లంపల్లి కర్ణాకర్,బద్దిపడిగె కృష్ణారెడ్డి,పట్టణాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య,పూర్మ వెంకట్‌రెడ్డి,వకుళాభరణం నర్సయ్య పంతులు,మేడిశెట్టి శ్రీధర్,గదరాజు చందు, అనంతుల మల్లేశం,యాట యాదగిరి, నిమ్మరాజీవ్‌రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్ మంగోలు చంటి,యూత్ నాలు గు మండలాల అధ్యక్షులు శివగారి అంజయ్య,పచ్చిమడ్ల సిద్దిరాములు, జింకల పర్వతాలు, ఏర్పుల మహేష్, బూరగోని తిరుపతి గౌడ్,యాట బిక్షపతి,కోతి దాసు, ఆవుశర్ల కిషోర్,తాండ్ర సాగర్ తదితరులు ఉన్నారు.

# పుల్‌కల్, చౌటకూరులలో ఎంపిటిసి స్థానాలు ఖరారు

**అత్యధిక జనాభాతో చౌటకూరు ప్రాదేశిక నియోజకవర్గం**

**ముసాయిదా జాబితా విడుదల... నేడు అభ్యంతరాలకు గడువు**



చౌటకూరులో మండల ప్రజా పరిషత్ కార్యాలయం

**చౌటకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** పుల్‌కల్, చౌటకూరు మండలాల్లో ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపిటిసి స్థానాలు)కు సంబంధించిన ముసాయిదా జాబితా వెల్లడయింది. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఇప్పటి వరకు ఉన్న ప్రాదేశిక నియోజకరవ్గాల స్థానాలను ఖరారు చేస్తూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ఉ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్విహించేందుకు నోటీఫికేషన్ వెలువడుతున్న సమాచారంతో అధికారు ఆయా ఎంపిటిసి స్థానాల పరధిలోకి గ్రామ పంచాయితీలను చేర్చేతూ ముసాయిదా జాబితాను విడుదల చేశారు. అయితే అవిభాజ్య పుల్‌కల్ మండలం నుంచి 2020లో చౌటకూరు పేరుతో మరో మండలం ఏర్పాటయింది. అప్పట్లోనే ఈ మండలం పరిధిలోని 6 ఎంపిటిసి స్థానాలు, 15 గ్రామ పంచాయితీలను కలిపారు. పుల్‌కల్ మండలంలో 9 ఎంపిటిసి స్థానాలు, 19 గ్రామ పంచాయితీలు కొనసాగుతున్నాయి. పుల్‌కల్ మండలంలో గ్రామ పంచా యితీల వారిగా ఎంపిటి స్థానాల పరిధిని పరిశీలిస్తే సింగూర్-1, పుల్‌కల్-1, పోచారం, ముద్దాయిపేట-1, పెద్దారెడ్డిపేట, మంతూరు, రాయిపాహాడ్-1, గొంగ్లూర్, గొంగ్లూర్ తండా-1, ముదిమాణిక్యం, బస్వాపూర్-1, మిన్‌పూర్, మిన్ పూర్ తండా-1, కోడూర్, ఇసిజీపేట-1, లక్ష్మీసాగర్, ఎస్ ఇటిక్యాల, లాల్‌సిం గ్‌నాయక్ తండా, హన్మానాయక్ తండా-1 గ్రామ పంచాయితీలతో కలిసి 9 ఎంపిటి స్థానాలను ఖరారు చేశారు. చౌటకూరు మండలంలో గ్రామ పంచాయి తీల వారిగా ఎంపిటిసి స్థానాలను పరిశీలిస్తే శివంపేట-1, చక్రియాల, గంగో జిపేట, తాడ్దానిపల్లి-1, వెంకట కిష్టాపూర్, వెండికోలు, లింగంపల్లి-1, కోర్పో లు-1, సుల్తాన్‌పూర్, ఉప్పరిగూడెం, బద్రిగూడెం, సరాఫ్‌పల్లి-1, చౌటకూరు, పోసానిపల్లి, బొమ్మారెడ్డిగూడెం-1 గ్రామ పంచాయితీలతో 6 ఎంపిటిసి స్థానాల ముసాయిదాను ప్రకటించారు. పుల్‌కల్ మండలంలో అత్యధికంగా 4440 మంది జనాభాతో ముదిమాణిక్యం, చౌటకూరు మండలంలో 5357 మంది జనాభాతో చౌటకూరు ఎంపిటిసి స్థనాలు నిలువనున్నాయి. ముసాయిదా జాబితాపై అభ్యంతాలు ఉంటే ఈ నెల 3న తెలియచేయాలని పుల్‌కల్, చౌటకూరు ఎంపిడిఓలు ఆనందమేరీ, రామలింగంలు సూచించారు.

# బిజెపి పాలిత రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట


మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్, గాడిపల్లి భాస్కర్

**తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు**

**బిజెపి ఎంపిలు బడ్జెట్‌పై సమాధానం చెప్పాలి**

**మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్**

**గజ్వేల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ రాజకీయ బడ్జెట్‌గా పరిగణిస్తున్నామని గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌లు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు ఎన్నికలు ఎక్కడ జరిగితే ఆ రాష్ట్రానికే పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాలకు బడ్జెట్‌లో మొండిచేయి చూపిస్తూ ఒక్క రూపాయి కేటాయించకపోవడం దారుణమన్నారు. తెలం గాణ రాష్ట్ర విభజన చట్టాన్ని అమలు చేయకుండా ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించడంలేదని, రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపిలు ఉన్నా కూడా రాష్ట్రంలోని ఐటిఐఆర్ సంస్థకు ప్రాధాన్యత కల్పించకపోవడం దారుణమన్నారు. కెసిఆర్‌ను నమ్మి మూడుసార్లు గెలిపిస్తే ఇచ్చిన మాటకు నిలబడకుండా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని, ఏ ఒక్క భూనిర్వాసితులకు కెసిఆర్ న్యాయం చేయలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తుందని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమీర్, జంగం రమేష్‌గౌడ్, తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మతీన్, సుభాష్‌చంద్రబోస్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, జహీర్, ఎక్బాల్, గుంటుకు శ్రీనివాస్, జిల్లా మల్లేశం, పంజాల రాజుగౌడ్, గాడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి : సిపి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లేనని ఇబ్బందులు వచ్చినప్పుడు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీపీ డాక్టర్ అనురాధ సూచించారు. జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది జనవరిలో నిర్వహించిన అవగా హన సదస్సులను వివరించి మాట్లాడారు. ర్యాగింగ్, ఇవిటింజిగ్ ఏదైనా అవమానానికి గురైతే వెంటనే జిల్లా షీటీమ్స్ వాట్సాప్ నంబ రు 8712667434కు కాల్ చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్‌తో నిరంతరం నిఘా పెట్టడం జరుగుతుందన్నారు.ఈ వెటిజర్స్ 42 మందిని పట్టుకొని కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. 36 హాట్స్పాట్, 42 ఈపెట్టి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని సిద్దిపేట. గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్‌లలో షీటీమ్స్ పని చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు, పిల్లలకు నూతన చట్టాలు అండగా రక్షణగా నిలుస్తాయన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీసు సహాయం పొందాలన్నారు. ఫోక్సో,లైంగిక వేధిం పులకు గురైనా బాధితులకు భరోసా సెంటర్ భరోసా ఇస్తుం దన్నారు.


స్వామి వారి సన్నిధికి తరలివచ్చిన భక్తులు

## స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం 3వ వారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బలిజే మేడలమ్మ, గొల్ల కేతమ్మ, గుట్టపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కొరికలు తీర్చాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రామాంజనేయులు తగు ఏర్పాట్లు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బెజుగం సురేష్ తండ్రి బెజుగం గాంధీ ఇటీవల మరణించగా బాధిత కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, బిఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, సోషల్ మీడియా అధ్యక్షులు ఎల శేఖర్‌బాబు, దేవస్థానం డైరెక్టర్ బెజుగం ప్రసాద్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బిగుల్ల మోహన్, బండిపల్లి రమేష్‌గౌడ్, భూమయ్య, మామిండ్ల తిరుపతి పాల్గొన్నారు.

## సేవాదళ్ అధ్యక్షుడికి ఘన సన్మానం


సేవాదల్ అధ్యక్షులు రమేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కోహెడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులుగా నియామకమైనందులకు గోవిందు రమేష్‌ను మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలీ వద్ద జాతీయ బిసి సంక్షేమ సంఘం, అంబేద్కర్ వాది మంద మల్లేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులుగా నియామకమైనా మండల కేంద్రానికి చెందిన గోవింద్ రమేష్ నేతను ఆదివారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త వలస సుభాష్‌చంద్రబోష్ తదతరులు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు దొమ్మాట జగన్‌రెడ్డి, వెల్పుల వెంకటస్వా మి, సామాజిక కార్యకర్త డాక్టర్ జయశంకర్, ముంజ ప్రకాష్, ఇల్లందుల శ్రీనివా స్, ముంజ రమేష్, వేముల రవీందర్, అరుణ, కనకవ్వ, లక్ష్మీ, చాంద్‌పాషా, శ్రీనివాస్, మమ్మద్ జాకీర్ హుస్సేన్, వాసాల సంపత్, రమేష్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ దినకర్ తెలిపారు. ఆదివారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ మండల పరిధి శాలిపేట, మడూర్‌లలో 33 11కేవి సబ్ స్టేషన్ మరమ్మత్తు నేపథ్యంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఉప కేంద్రం పరిధిలోని శాలిపేట,చెన్నాయిపల్లి, మడూర్,ఖాజాపూర్,రామాయపల్లి వెంకట్‌రావుపల్లి గ్రామాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని వినియోగదారులు,రైతులు సహకరించాలని ఆయన కోరారు.


అభివాదం చేస్తున్న 57 కులాల నాయకులు

## ఎస్సీల్లో వెనుకబడి 57 కులాలకు న్యాయం చేయాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో అన్ని రంగాలలో వెనుకబడ్డ 57 కులాలకు 7 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని ప్రభుత్వాన్ని ఎస్సీ 57 ఎంబిఎస్‌సి కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్‌లను దశాబ్దాలు తరబడి మాల, మాదిగలే అనుభవిస్తున్నారని, అత్యంత వెనుకబడ్డ మిగిలిన 57 కులాలు దుర్భర దారిద్ర్య జీవితాన్ని గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఇటీవల ఒక సమావేశంలో 57 ఎంబిఎస్‌సి కులాలు అశపడాలేగాని అత్యంతగా అశపడరాదని తమ కులాలను కించపరిచేవిధంగా మాట్లాడారని ఆయన తప్పుపట్టారు. ఎస్సీల 15 శాతం రిజర్వేషన్‌లను 12 శాతం ఒక మాదిగ కులానికి కావాలనడం వారి అత్యాశ కాదా ? అని వెంకటేష్ ప్రశ్నించారు. మిగతా 3 శాతాన్ని 58 కులాలు పంచుకోవాలంటే ఆది సామాజిక న్యాయం ఏలా అవుతుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బత్తుల పాండు, పోతుల మల్లేష్, నాగయ్య, చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజా కంటక పాలన కొనసాగుతుంది

**బిఆర్ఎస్ నాయకులు ఆనంద్‌గౌడ్**


మాట్లాడుతున్న ఆనంద్‌గౌడ్

**బేగంబజార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాకంటక పాలన కొనసాగుతుందని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం పాటించడం లేదన్నారు. గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేస్తున్నప్పటికి ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు మధ్య ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చాక్నవాడి నాళా కుంగిపోయిందన్నారు. వర్షం కాలం వర్షం కురిస్తే చాక్నవాడి, హిందీనగర్ పరిసర ప్రాంతాలు వర్షం నీటిలో మునిగిపోతాయన్నారు. అలాంటి ప్రాంతాన్ని అనుకున్న గోషామహల్ గ్రౌండ్ కొత్త భవనం నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం పట్ల తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అహ్మద్, భజన్‌సింగ్, మహేష్‌గౌడ్, నరేష్‌గౌడ్, జై అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : కార్పొరేటర్

**అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**


బస్తీ దవాఖానాను తనిఖీ చేస్తున్న కార్పొరేటర్ సున్నంరాజ్ మోహన్

బస్తీ దవాఖానాలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పురానాపుల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. డివిజన్ పరిధిలోని తారమైదానంలోని బస్తీ దవాఖానాను ఆయన తనిఖీ చేశారు. రోజుకు ఎంత మందిన్ని రోగులకు వైద్యం కోసం వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మహేశ్వర్‌రెడ్డి


చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** అధికారంలో ఉన్నా లేకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కంటోన్మెంట్‌లోని 1,6 వార్డులలోని వివిధ ప్రాంతాలో ్ల నెలకొన్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. బోయిన్‌పల్లి రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. బోయిన్‌పల్లిలోని రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు దివంగత ఎమ్మెల్యే సాయన్న నిధులు అభివృద్ధి పనులు కొనసాగగా అర్ధాంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను సొంత నిధులతో పూర్తి చేసి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రమేష్, రాజు, కిషోర్, వీర, క్రిష్ణ, నరి ్సంగ్, శ్రీను, సుభాష్, బాల్‌రాజ్, నాగ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బేగంబజార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** గండిహన్‌మాన్ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు మైలాహిమీట్, మహబూబ్‌కాలనీ, నటరాజ్ ఐస్ ప్యాక్టీరీ, నటరాజ్‌నగర్ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎడిఇ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

## కంటోన్మెంట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. ఆదివారం 5వ వార్డు కంసరి బజార్,హన్‌మాన్ టెంపుల్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు.


కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

# దీక్ష వాయిదా.. లక్ష డప్పులు..వేల గొంతులకు మద్దతు

**వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ**


మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

**సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఈ నెల 6వ తేదీన ఇందిరాపార్కు వద్ద నిర్వహించతలపెట్టిన దీక్షను వాయిదా వేసుకున్నానని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ చెప్పారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఈ నెల 7వ తేదీన లక్ష డప్పులు-వేల గొంతుల కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో అందరి అశయం ఒక్కటే అయినందున తాను దీక్ష విరమించుకుని కృష్ణమాదిగకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. ఈ మేరకు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, కృష్ణమాదిగ తనతో మాట్లాడటం జరిగిందని ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. 7వ తేదీన జరిగే కార్యక్రమంలో మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చాలా గొప్పదని, ఆ ఘనత కోర్టుకే దక్కుతుందని, ఏ రాజకీయ పార్టీకి దక్కదన్నారు. వర్గీకరణను 100రోజుల్లో చేస్తామని గతంలో బిజెపి హామీ ఇచ్చిందని, 11 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్నప్పటికి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టలేకపోయిందని ఆరోపించారు. ఆనేక బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించిన కేంద్రం ఎస్సీ వర్గీకరణ బిల్లును ఎందుకు అమోదించలేకపోయిందని ఆయన ప్రశ్నించారు. వర్గీకరణపై బిజెపికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డికి తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు యాదన్న, లక్ష్మి, అంజన్న, శాంతికిరణ్, వెంకట్, చందు, తిరుమలేష్ పాల్గొన్నారు.


శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

## కనుల పండువగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

**తార్నాక, ఫిబ్రవరి 2ప్రభాతవార్త:** లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాంతినగర్‌లో తక్షశిల స్కూల్లో ఏర్పాటు చేసిన శ్రీనివాస కళ్యాణ మహోత్స వ వేడుక కనుల పండువగా నిర్వహించారు. పెద్దఎత్తున ఆర్యవైశ్యులతో పాటు స్థానిక ప్రజలు కుటుంబ సభ్యులతో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో లాలాపేట్ ఆర్యవైశ్య శాశ్వత గౌరవ అద్యక్షులు నేతి రాములు గుప్త, అధ్యక్షుడు మడిపడిగ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలు సుభిక్షం గా ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో శ్రీనివాసుడి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివరావు, కోషాదికారి యెనిశెట్టి భాస్కర్, మహిళా విభాగం అధ్యక్షురాలు యెనిశెట్టి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి ఉప్పల లక్ష్మి, కోషాదికారిని తొడుపు సూరి స్వాతి, ఫణిరాజ్, ఎనిశెట్టి కృష్ణయ్య, కాపర్తి ఇంద్రయ్య, ఎం.రవి ప్రకాష్, శ్రీకాంత్, ఈ.వెంకటేష్, పి.రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హరికథ తెలుగు సంస్కృతిలో భాగం

**-విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నూతి రామ్మోహనరావు**

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**


హరికథా భాగవతార్ రామాంజనేయులును సత్కరిస్తున్న రామ్మోహనరావు

హనుమంతుని పరాక్రమశౌర్యలను వర్ణిస్తూ సాగే సుందరకాండ కథను పాల రామాంజనేయులు భాగవతార్ (భీమవరం) మధురం గాన నటన నాట్య మిళితంగా చెప్పి ఆకట్టుకున్నారు. ఆదివారం రాత్రి నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్స వాలను పురస్కరించుకుని 'హరికథా మహోత్స వాల'లో భాగంగా పాల రామాంజనేయులు(భీమవరం) భాగవతార్‌చే 'సుందరకాండ' హరికథాగాన అద్భుతంగా సాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నూతి రామ్మోహనరావు పాల్గొని హరికథ తెలుగు సంస్కృతిలో భాగం అన్నారు. అంతరించి పోకుండా కిన్నెర ఆర్ట్స్ డాక్టర్ రమణ సహకారం తో హరికథ కళా ప్రక్రియ కు వేదిక కల్పిస్తున్నారని అభినందించారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పాలక వర్గ సభ్యుడు గుండు వల్లీస్వర్ అధ్యక్షత వహించిన వేదిక పై విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కెవి.రమణాచారి, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. హరికథాగానానికి వయోలిన్‌పై ధూళిపాల శ్రీనివాసమూర్తి, మృదంగంపై రాయప్రోలు సుధాకర్ వాద్యసహకారాన్ని అందించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బెజుగం సురేష్ తండ్రి బెజుగం గాంధీ ఇటీవల మరణించగా బాధిత కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, బిఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, సోషల్ మీడియా అధ్యక్షులు ఎల శేఖర్‌బాబు, దేవస్థానం డైరెక్టర్ బెజుగం ప్రసాద్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బిగుల్ల మోహన్, బండిపల్లి రమేష్‌గౌడ్, తాడిచెట్టు భూమయ్య, మామిండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వి.ఎల్.రాజు, చిత్రంలో వడ్లమూరి కృష్ణస్వరూప్

## కృష్ణను హత్య చేసిన వారిని ఉరి తీయాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కులాంతర వివాహం చేసుకున్న మాల సామాజిక వర్గానికి చెందిన దళిత యువకుడు వడ్లకొండ కృష్ణను సూర్యాపేట శివారులో అతి కిరాతకంగా హత్య చేసిన హంతకులకు ఉరి శిక్ష విధించాలని ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫెడరేషన్ (ఐహెచ్ఆర్‌సి) అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సంస్థ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తుంగతుర్తి ప్రాంతానికి చెందిన గౌడ, శెట్టి బలిజ కులానికి చెందిన ఒక యువతిని కొండ కృష్ణ ప్రేమించి కులాంతర వివాహం చేసుకోవడం జరిగింది. కాగా ఆమె బంధువులు, కొంత మంది కిరాయి హంతక ముఠా కలిసి రిపబ్లిక్‌నాడు 26వ తేదీన హత్య చేశారని ఆరోపించారు. హంతకులంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని, కేసు వాపస్ తీసుకోని రాజీకి రావాలని, హంతక ముఠా బంధు వర్గాన్ని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే కృష్ణ కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని, హంతకులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరామర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గణేష్, రఘునందనముదిరాజ్, షీబారాణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణతంత్రదిన వజ్రోత్సవ కల్చరల్ ఫెస్టివల్

**రవీంద్రభారతి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** భారతదేశంలోని మొత్తం 29 రాష్ట్రాల ప్రజలు పరస్పరం కలిసి జీవనం సాగిస్తున్న ఏకైకనేల హైదరాబాద్ నగరమన్న తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ నగరం మహోన్నత చరిత్ర కలిగి ఉందన్నారు. ప్రముఖ నటుడు మాదాల రవి మాట్లాడుతూ ప్రజాకళాకారులు సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హైదరాబాద్ జిందాబాద్ ప్రతీ సంవత్సరం కల్చరల్ ఫెస్టివల్‌తోపాటు మెడికల్ క్యాంప్స్, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు.. పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశం గత 75ఏళ్లలో అనేకరంగాలతోపాటు కళారంగంలో కూడా వెనుకబడిపోవడం బాధాకరమన్నారు. సామాజానికి ఉపయోగపడే సాంఘిక పౌరాణిక నాటకాలను కళాప్రదర్శనలు మతతత్వంతో కాకుండా మానవత్వంతో ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, హైదరాబాద్ జిందాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశ గణతంత్ర దినోత్స వ వజ్రోత్స వాలను పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కల్చరల్ ఫెస్టివల్ వివిధ కళాప్రదర్శనలతో వైభవోపేతంగా జరిగింది. ఈనాటి కల్చరల్ ఫెస్టివల్‌లో మొత్తం 17 కళారూపాలు, 190 కళాకారులతో అద్భుత సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను మైమరపించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. మామిడి హరికృష్ణ గౌరవ అతిథులు జూలకంటి రంగారెడ్డి, మాదాలరవి, పాశం యాదగిరి, చొక్కాపు వెంకటరమణ సంస్థ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య, ఎం.శ్రీనివాస్ తదితరులతో కలిసి కల్చరల్ ఫెస్టివల్‌తో ప్రదర్శనలిచ్చిన కళాకారులను ఘనంగా సత్కరించడంతోపాటు జోనల్‌స్థాయి పోటీల్లో గెలిచిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేసి ఎంతగానో అభినందించారు.



కల్చరల్ ఫెస్టివల్ ప్రదర్శనల్లోని దృశ్యాలు

# విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి చేయూత : ఎమ్మెల్యే

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏది ఉన్నా ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యతనిచ్చి వారి కోసం పని చేస్తామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో ఆదివారం జరిగిన విశ్వబ్రాహ్మణ సంఘం ఆరవ వార్షికోత్స వానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు సంఘంగా ఏర్పడి వారి ప్రగతిని చాటుతూ సమస్యలు పరిష్కరించుకోవడానికి వీలుగా ప్రతి సంవత్సరం వారి ్షికోత్స వాలు జరుపుకుంటుండం అభినందనీయమన్నారు. విశ్వబ్రాహ్మణులు కోరుతున్నట్లుగా కమ్యూనిటీ హాల్ భవనం కోసం మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లలో ఎక్కడో ఒక చోట స్థలం కేటాయించడానికి కృషి చేస్తామని ఆమె హామీనిచ్చారు. నియోజకవర్గంలోని మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఏర్పాటు చేసిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని ఆమె గుర్తు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ విశ్వకర్మీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్రికర్మ యోజన పథకాన్ని


మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి

సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశ్వకర్మీయుల సంక్షేమం కోసం బిజెపి తరపున గట్టిగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలను ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రిల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని తెలిపారు. విశ్వబ్రాహ్మణ నాయకుడు, మీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో నాదర్‌గుల్ మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, పెత్తుల్ల పుల్లారెడ్డి, డైరెక్టర్ యెల్చల సుదర్శన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీతా శ్రీకాంత్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ అంకంగారి మంజుల కుమార్ గౌడ్, బిజెపి నేతలు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నాదర్‌గుల్ విశ్వబ్రాహ్మణ సంఘం వ్యవస్థాపకుడు వేములకొండ జంగాచారి, గన్నోజు రాజుచారి, అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్, ఉపాధ్యక్షుడు నరేష్‌చారి, కోశాధికారి పులియోజు వెంకటాచారిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణపై కేంద్రం వివక్ష

**భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరాజేశ్వర్‌రావు**

**సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏమిలేదని, రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విమర్శించారు. పేద, మధ్యతరగతి ప్రజలు, నిరుద్యోగులకు, విద్యార్థులకు చేసింది ఏమిలేదని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. బీహార్ రాష్ట్రానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించిన కేంద్రం తెలంగాణపై వివక్ష చూపించిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## గ్యారీ ఉత్సవాల్లో పాల్గొన్న తలసాని


గ్యార్వీ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

**బేగంపేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని సిటీలైట్ హోటల్ వద్ద ఉన్న దర్గాలో ఆదివారం నిర్వహించిన గ్యార్వీ ఉత్సవాలలో మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్,డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,నాయకులు ప్రేమ్‌కుమార్, గౌరీశంకర్, వినయ్‌కుమార్, మహేష్, అర్జున్, శివకుమార్, నిర్వహకులు జావీద్, శివ పాల్గొన్నారు.

## ట్రావెల్స్‌లో కాల్పులు..తప్పించుకుపోయిన దొంగలు

**18 రోజులైనా దొరకని నిందితులు**

**అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** బీదర్ దొంగలు ఎటిఎం జమ చేసిన డబ్బులను దొంగిలించుకుని నగరంలోకి ప్రవేశించి జనవరి 16వ తేదీన అఫ్జల్‌గంజ్‌లోని ట్రావెల్స్ మేనేజర్‌పై తుపాకులతో కాల్పులు జరిపిన సంఘటన తెలిసిందే. ఈసంఘటన అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన విధితమే.. అప్పట్లో తీవ్ర కలకలం రేపిన విషయం తేలిసిందే. బీదర్ ఎటిఎంలో డబ్బులు జమ చేస్తున్న వ్యక్తులపై కాల్పులు జరిపి సుమారుగా 93 లక్షల నగదును దోచుకువెళ్లినట్లు ప్రచారంలో ఉంది. అయితే దొంగలు దొచుకున్న డబ్బులను తీసుకుని నగరంలోని అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో ఉన్న రోషన్ ట్రావెల్స్‌కు చేరుకుని అక్కడి నుంచి చతీస్‌ఘడ్‌కు వెళ్లేందుకు బస్సు టిక్కెట్ బుక్‌చేసుకున్న రోషన్ ట్రావెల్స్ మేనేజర్‌గా కొనసాగుతున్న జహంగీర్(40) వారిని బస్సుటిక్కెట్ డబ్బులను అడిగాడు. దొంగలు వెంట తెచ్చుకున్న డబ్బుల సంచుల నుంచి డబ్బులకు బదులుగా తుపాకులతో కాల్పులు జరిపి అక్కడి నుంచి పారిపోయారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగి దొంగల ముఠా కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేస్తున్నామని అప్పట్లో పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. దొంగల ముఠాను పట్టుకునేందుకు ఐదు పోలీసు బృందాలను పట్టు కునేందుకుగాను రంగంలోకి దింపి 18 రోజులు అవుతున్నప్పటికి అతిగతీ పురోగతి లేకుండా పోయిందా అనే అనుమానం కలుగుతుంది. తెలం గాణ పోలీసులు బీదర్ పోలీసుల సమన్వయం తో గాలిస్తున్నమంటున్నారు.కానీ దొంగల ముఠా ఆటో రిక్షాలో వెళ్లిన ఆటోరిక్షాను అదుపులోకి తీసుకుని ప్రశ్నించినట్లు తెలుస్తుంది. ఇంతకు తెలంగాణ సరిహద్దులు దాటి వెళ్లిపోయారు. ఎటిఎంలో 93 లక్షల రూపాయలు దొచుకున్న ముఠాను పట్టుకున్న లేక ఇంకా గాలిస్తున్నారా అనే సందేహం కలుగుతుంది.

## ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభం



డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

**తార్నాక, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** తార్నాక విజయపురి వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటీజన్స్ వింగ్ సంయుక్త ఆధ్వర్యంలో మీ సేవా బిల్డింగ్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ సెంటర్‌ను నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఉచిత కన్సల్టేషన్ చొరవ తీసుకొని సేవలందించేందుకు ముందుకు వచ్చిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ టి.కృష్ణ మోహన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చొరవ నెలలో ప్రతి మొదటి ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత ఆర్థో పెడిక్ సంప్రదింపులను చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డిప్యూటీ మేయర్‌కు రోడ్లు,వీధిలైట్లతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న మీ సేవా ప్రాంగణంలో బస్తీ దవాఖాన, సీనియర్ సిటిజన్ సెంటర్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె అసోసియేషన్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ సెంటర్ కమిటీ అధ్యక్షుడు వి.నాగేశ్వర్‌రావు, వైస్ ప్రెసిడెంట్ కావూరి నరసింహారావు, కార్యదర్శి ఎన్.కె. జయ సుందర్, కార్యనిర్వాహక సభ్యులు వామన్ రావు, డాక్టర్ ఇందిర, అర్జునరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలి : ఎమ్మెల్యే వివేకానంద్

**పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కుత్బుల్లాపూర్ మండలం, బాచుపల్లి మండల్, దుండిగల్ మండల్ విద్యాధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమావేశమై ప్రభుత్వ పాఠశాలల పనితీరు, ఆయా పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలను సుదీర్ఘంగా చర్చించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించేందుకు కృషిచేస్తున్నామని, తద్వారా విద్యావ్యవస్థలో కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలను దేశానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎంఈవో జమిని కుమారి, బాచుపల్లి ఎంఈవో రామకృష్ణ, దుండిగల్ ఎంఈవో కృష్ణ, అసిస్టెంట్ ఎంఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

## రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో శ్రీజ



రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షల్లో ప్రతిభ చాటిన శ్రీ విద్యా విద్యార్థిని శ్రీజ

**పాపన్నపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షల్లో మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ విద్య స్కూల్ విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచింది. హైద్రాబాద్‌లో ఆదివారం జరిగిన పరీక్షల్లో 600 పాఠశాలలకు చెందిన 780 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. స్టార్ జూనియర్ క్యాటగిరిలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 71 పాఠశాలలకు చెందిన 142 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా శ్రీ విద్య పాఠశాల విద్యార్థిని శ్రీజ మొదటి ర్యాంకు సాధించింది. జూనియర్ లెవల్ పరీక్షల్లో పి జతనహి, సీనియర్ లెవల్‌లో అప్ప, రాష్ట్రస్థాయి పరీక్షల్లో పాల్గొనగా కన్సలేషన్ బహుమతిని అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం కైవశం చేసుకున్న శ్రీజను పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్‌గుప్తా, కరస్పాండెంట్ నీలాలక్ష్మప్ప, సుమన్, ఉపాధ్యాయులు స్రవంతి, ప్రయాంక, దుర్గలు ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రామ సుభిక్షానికి మైకోడ్‌లో హోమాలు



మైకోడ్‌లో ఆలయంలో యజ్ఞహోమాలు నిర్వహిస్తున్న భక్తులు

**మనూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని మండల పరిధిలోని మైకోగ్ గ్రామంలో హోమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి మాసంలో వచ్చే మొదటి ఆదివారం రోజున ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూవస్తున్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి మాసంలో 2వ తారీఖున మొదటి ఆదివారం కావడంతో గ్రామానికి చెందిన రాజ్‌కుమార్, సంజీవ్‌కుమార్, శరణప్ప దంపతులచే యజ్ఞం, ప్రత్యే పూజా కార్యక్రమాలునిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు(అన్నదానం) ఏర్పాటు చేశారు కార్యక్రమంలో భీమన్న, శివరాజ్, వివేకానంద సేవాసమితి సభ్యులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వనదుర్గమాతను దర్శించుకున్న ఎమ్మెల్యే



ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పార్టీ నాకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకాగా ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయఅర్చకులుఎమ్మెల్యేకుఆశీర్వచనాలు చేసి పూల మాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డితో పాటు మాజీ ఎంపిపి అధ్యక్షులు జీవుల నాయక్, రామ్‌రెడ్డిఉన్నారు.

## రాజకీయ యుద్ధ భేరి సభకు తరలిన నాయకులు



యుద్ధ భేరి సభకు తరలిన నాయకులు

**హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త :** బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున వరంగల్‌లో ఏర్పాటు చేసిన బిసి రాజకీయ యుద్ధ భేరి కార్యక్రమానికి హుస్నాబాద్ నుండి బిసి నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో స్వతంత్ర్యం వచ్చిన నుండి బిసిలను రాజకీయంగా ఎదగకుండా కుట్ర జరుగుందని తమ హక్కులు సాధించుకునేందుకే ఈకార్యక్రమానికిపెద్ద ఎత్తున తరలివెళ్తున్నట్లు వివరించారు. వెళ్లిన వారిలో బిసి నాయకులు కొయ్యడ కొమురయ్య, పిడిశెట్టి రాజు, కన్నోజు రామకృష్ణ, వడ్డెపల్లి మల్లేశం, పూదరి రవిందర్, రాజు, కనుకయ్య, వడ్లకొండ శ్రీనివాస్, గూడూరు శ్రీనివాస్‌తో ఉన్నారు.

## శాసన సభాపతికి ఆహ్వాన పత్రిక అందజేత



**వర్గల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సోమవారం జరుగనున్న వసంత పంచమి (శ్రీపంచమి) వేడుకల ఆహ్వాన పత్రికను ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఆలయ కమిటీ సభ్యులు దేవత ఓంకార్, మాలె శ్రీనివాస్, సోమేశ్వర్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ప్రసాదం అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు. కాగా వసంత పంచమి వేడుకలను పుర స్కరించుకొని శ్రీ విద్యాధరి అమ్మవారిని దర్శించుకోనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## వర్తక సంఘం అధ్యక్షునిగా బెజుగం బాలకృష్ణయ్య

**హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణ కిరాణా వర్తక సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం రోజున పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈసమావేశంలోసంఘంనూతనకార్యవర్గాన్నిఎన్ను కున్నారు. నూతన అధ్యక్షునిగా బెజుగం బాలకృష్ణయ్యను 11వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు ప్రధాన కార్యదర్శిగా వడ్డెపల్లి నారా యణతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గత 22 ఏండ్లుగా సంఘం అధ్యక్షునిగా బెజుగం బాలకిష్టయ్య సంఘం ఆధ్వర్యంలో దాదాపు 50లక్షల రూపాయల వ్యయంతో స్మశాన వాటిక నిర్మించి పట్టణ ప్రజలకు సంఘం ద్వార సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కారణంగానేతను 11వ సారి సంఘం సైతం అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు.

# ఎమ్మెల్యేను అవమానించడం అప్రజాస్వామికం

## చేర్యాల అఖిలపక్ష జేఏసి నాయకులు



మాట్లాడుతున్న జేఏసి చైర్మన్ నర్సయ్య పంతులు

**చేర్యాల, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** చేర్యాల మండలం తాడూరు, చిట్యాల, దానంపల్లి గ్రామాలలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు చెప్పుల దండ వేసి అవమానించడం అప్రజాస్వామిక చర్య అని అఖిలపక్ష జేఏసి నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలో అఖిలపక్ష జేఏసి నాయకులు సమావేశమై తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జేఏసి చైర్మన్ నర్సయ్య పంతులు మాట్లాడుతూ జనగామ కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారి కార్యకర్తలతో ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు, విద్వేషాలు చేయించడం సరైంది కాదని ఈ కారణానికి పూర్తి బాధ్యత ప్రతాప్‌రెడ్డి వహించి వెంటనె వెనక్కి తీసుకుని క్షమాపన చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతాన్ని ఘర్షణలకు పాల్పడే విధంగా ప్రోత్సహించడం సరైంది కాదని సూచించారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు పూర్మ వెంకట్‌రెడ్డి, బూరుగు సురేష్‌గౌడ్, కొంగరి వెంకటమావో, మిట్టపల్లి నారాయణరెడ్డి, భూమిగారి రాజేందర్, మేడిశెట్టి శ్రీధర్, కూరపాటి మధు, పోతుగంటి రామదాసు, పచ్చిమడ్ల సిద్ధిరాములు, భూరగోని తిరుపతి గౌడ్, బండి సుదర్శన్, ఇన్నారెడ్డి, శ్రీనివాస్, రాళ్ళబండి నాగరాజు, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# రాయపోల్ విద్యార్థినికి గోల్డ్ మెడల్



మానసను అభినందిస్తున్న దృశ్యం

**రాయపోల్, ఫిబ్రవరి 2 : ప్రభాతవార్త;**
రాయపోల్ విద్యార్థిని బీటెక్ ఫుడ్ టెక్నాలజీలో గ్రాడ్యుయేట్ పట్టాతో పాటు గోల్డ్ మెడల్ సాధించి ప్రశంసా పత్రాన్ని చెన్నైలోని మధురై కళాశాలింగం యూనివర్సిటీ నుండి 37వ స్నాతకోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అవార్డు కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చేతులమీదుగా గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసాపత్రం అందించి బీటెక్ ఫుడ్ టెక్నాలజీలో ర్యాంకు సాధించిన మానసను అభినందించారు. కాగా మానస పేదరికంలో పుట్టి చిన్నప్పటి నుంచి చదువుపై ఎంతో దృష్టి పెట్టి ఏదో ఒక రంగంలో రాణించాలనే పట్టుదలతో చదువుకుంది. ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియెట్ పూర్తిచేసి ఎంబిబిఎస్ కోర్సు చదవాలనే ఉద్దేశ్యంతో నీట్ పరీక్ష రాసినప్పటికీ కొద్ది మార్కులతో సీటు కోల్పోయినా నిరుత్సాహం చెందకుండా చెన్నైలోని మధురై కళాశాలింగం యూనివర్సిటీలో బీటెక్ ఫుడ్ టెక్నాలజీ చదవడానికి ప్రవేశ పరీక్ష రాసి ఆ సీటు రావడంతో కళాశాలలో చేరింది. నాలుగు సంవత్సరాల కోర్సులో ప్రతి సంవత్సరం ప్రథమ ర్యాంకును సాధించింది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని మానస నెరవేర్చడం పట్ల వారి తల్లిదండ్రులు మహేందర్‌రెడ్డి, రేఖలతో పాటు గ్రామస్తులు అభినందించారు

### సమాజానికి ఉపయోగపడే
## విద్యావేత్తలను తయారు చేయండి
### పటాన్ చెరు డీఎస్పీ పి. రవీందర్ రెడ్డి



**అమీన్‌పూర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** రేపటిభావిభారతపౌరులుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే విద్యావేత్తలను ఈ సమాజానికి అందించాలని పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ సాయి భగవాన్ కాలనీలో ఐఐటీ చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఐటీ చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోటాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చుక్కా రామయ్య ఐఐటీ సంస్థలను ఏర్పాటు చేసి ఎందరినో భవిష్యత్తు తరాల ఇంజనీర్‌లను సమాజానికి అందించి ఐఐటీ రామయ్యగా అందరికీ సుపరిచితులయ్యారని అన్నారు. ఐఐటీ చుక్కా రామయ్య విద్యా సంస్థలు బీరంగూడకు రావడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ కళాశాల మరిన్ని ఐఐటీ, నీట్ ర్యాంకులను విద్యార్థులకు అందించాలని, అలానే విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలని ఆశిస్తున్నానని అన్నారు. ఇష్టా విద్యాసంస్థలు అకాడమీ ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులతో పాటు ఐఐటీ, నీట్, ఎన్డీఏ, సీఏ, సివిల్స్ కోచింగ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇష్టా విద్యా సంస్థల డైరెక్టర్ వినోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫొటో/సిద్దిపేట-5: కనువిప్పు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ రాజు

### మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు
### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ రాజు

**కొమురవెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేవుని దర్శనానికి వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని చైన్ స్నాచింగ్, పిక్ ప్యాకెటింగ్ జరిగే అవకాశం ఉంటుందని ఎస్ఐ రాజు అన్నారు. మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతులు, సోషల్ మీడియా దాని ప్రభావం, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ రాజు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తుల మాటలు నమ్మొద్దని జాతరలో దొంగలు ఉంటారు జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగాఉండాలన్నారు. మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు కలిగి ఉన్న అమ్మిన వెంటనే డయల్ 100 లేదా 8712667100 కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరం జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1930, డయల్ 100, 112 కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన భక్తులు, యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చందంపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చందంపేటలో పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
మండల పరిధి చందంపేటలో గ్రామంలోని చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 సంవత్సరంలో పదవతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం నాడు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలవడంతో ఆప్యాయంగా ఒకరికొకరు పలకరించుకునిఆనందంగా గడిపారు. స్నేహితులందరూ ఒకచోటు చేరి పాఠశాల పూర్వస్మృతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలకు పూర్వ విద్యార్థులు మంచినీటికోసం ప్యూరిఫైయర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల జయరాములు, అంజయ్య, పూర్వవిద్యార్థులు సురేష్ మహేష్ రమేష్ ముస్తఫా లక్ష్మణ్, శ్రీనివాస్, నర్ర నాగరాజు, పంపరి సత్యనారాయణ, కుమ్మరి దాసు, కొరివి నర్సింలు, వేణుగోపాల్, పుట్ట ప్రవీణ్ కుమార్, అజిత్ పాషా, వడ్లరాములు, భోదనంనరేష్, ఎండి ఫయుం, నాయిని ప్రవీణ్ కుమార్, రమాదేవి, అనురాధ, కళ్యాణి, అర్చన, విజయలక్ష్మి, శోభారాణి, నాగరాణి విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



సుమన్ కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

**గజ్వేల్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన పరికి సుమన్(40) అనే యువకుడు కుటుంబ సమస్యల కారణంగా గత నెల రోజుల క్రితం పురుగుల మందు సేవించి ఆత్మహత్యచేసుకున్నాడు. అతని కుటుంబ పరిస్థితి తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన అతనితో పాటు 2006-07 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అంతా కలిసి ఆదివారం సుమన్ కుటుంబసభ్యులను పరామర్శించి రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో పాటు చదువుకున్న స్నేహితుడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. సుమన్ కుటుంబానికి ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వం సుమన్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎల్కంటి సురేష్, పిట్ల సురేష్, పుల్ల సతీష్, బాకి కృష్ణ, వాసరి రాజు, డాకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కన్నా, పిట్ల రాము, రాచమల్ల సుధాకర్, బాలరాజు పాల్గొన్నారు.

# వనదుర్గామాతను దర్శించుకున్న ప్రముఖులు

## భక్తులతో ఏడుపాయల్లో సందడి



ఏడుపాయల్లో ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్‌ను స్వాగతం పలుకుతున్న దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని ఆదివారం ప్రముఖులు దర్శించుకున్నారు. ఆలయానికి ఆయాప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమమొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరపాయల్లో పుణ్యస్నానాలు ఆచరించిఅమ్మవారికిబోనాలు సమర్పించి ఒడిబియ్యంనింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకంచేసి పట్టువస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, బ్రహ్మాచారి, నర్సింలు, వర్ణాచారి, బత్తిని రాజు, నరేష్‌లు తగు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

**వనదుర్గామాతను దర్శించుకున్న ప్రముఖులు..**

ఆదివారం పుణ్యక్షేత్రమైన ఏడు పాయల వనదుర్గా భవాని మాతను నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్‌లు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే, సెక్రటరీలను ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయ అర్చ కులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఆలయఅర్చకులు శరత్, సంజీవరెడ్డిలకు ఆశీర్వచనాలుచేసి ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అంద చేశారు. కార్యక్రమంలో మెదక్‌ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, ఆయాశాఖల అధికాలు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కడవేర్గు బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కొమ్మూరి

**చేర్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** మండలంలోని కడవేర్గు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనులు కూడా వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టరుకు తెలిపారు. ఆయనతో మండలాధ్యక్షుడు కొమ్మురవి, ఆగంరెడ్డి, దాసరి శ్రీకాంత్, ఆరుట్ల వినిత్, రమేష్, బాలరాజు, బాలచంద్రం, జల్లిరాజు, నాగభూషణం, అంజయ్య, శ్రీనివాస్, శ్రీను, మల్లేశం తదితరులు ఉన్నారు.

## లక్ష డప్పులు, వేల గొంతులు గోడ పత్రిక ఆవిష్కరణ



గొంతుల సభ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శన గోడపత్రికలను ఆదివారం బాబు జగ్జీవన్‌రామ్ కూడలి వద్ద మహాజన సోషలిస్ట్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ ఆధ్వర్యంలోఆవిష్కరించారు. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ మాట్లాడుతూ మందక్రిష్ణ మాదిగ చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయవంతం చేయాల్సిన అవసరం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మాదిగలు, మాదిగల ఉప కులాల ప్రజాస్వామిక వాదులు మనిషి తన సంకన డప్పు, సద్దికట్టుకుని పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ అధ్యక్షులు రాంచందర్, జహీరాబాద్ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ, జర్నలిస్ట్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి జైరాజ్, నాయకులు ఎం రత్నం, పద్మారావు, బి రవికుమార్, మైకల్, టింకు, సుకుమార్, సుదీష్‌కుమార్, శ్రీనివాస్, సునీల్, రాజు, సురేష్, రాజు జీవన్, నర్సింలు, ప్రవీణ్ దాస్, రాజేందర్, బబ్లు, బాబు, జనార్థన్, విల్సన్, రమేష్ పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా వసంత పంచమి



**జహీరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** పట్టణంలోని మాణిక్‌ప్రభు పాఠశాలలో ఆదివారం అక్షర స్వరూపిణి సరస్వతి మాత జయంతిని పురస్కరించుకుని వసంతి పంచమి పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఫటబ్రహ్మశ్రీశ్రీశ్రీ 108 శివయగి శివాచార్య మహాస్వామి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అక్షరాభ్యాం చేసే 100 మంది చిన్నారులకు బిజెపి నాయకులు సోమా అనిల్ పలకలను బహుకరించారు. కార్యక్రమంలో లెక్చరర్ మహేష్‌స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య, పాఠశాల అధ్యక్షులు ఎంపల్లి మల్లికార్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## మైనంపల్లిని కలిసిన బిఆర్ఎస్ మాజీ నాయకులు...



యాదగిరి, నాగరాజులకు కండువాలు కప్పి ఆహ్వానించిన హనుమంతరావు

**రామాయంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు సమర్పించిన రామాయంపేట మండలానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం నాడు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావును హైదరాబాదులో ఆయన స్వగృహంలో కలిశారు. రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాపు యాదగిరి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజుతో పాటు పలువురు కార్యకర్తలు, నాయకులు మైనంపల్లి ఇంటికి తరలి వెళ్లారు. అక్కడ వారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనయులుగౌడ్‌లు స్వాగతం పలికి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఫిబ్రవరి రెండవవారంలో రామాయంపేటలో భారీ సభ నిర్వహిస్తామని, ఆరోజు చాలామంది కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారని వారు తెలిపారు. రామయాంపేట, నిజాంపేట మండలాల నుంచి, రామాయంపేట మున్సిపల్ నుంచి భారీ చేరికలు ఉంటాయన్నారు. మైనంపల్లిని కలిసిన వారిలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు చింతల యాదగిరి, చంద్రపు నాగేశ్వర్‌రెడ్డి, మధునాల స్వామిగౌడ్, యాద నాగరాజు, చొప్పెట ముత్యంరెడ్డి, కల్వకుంట మధుసూదన్‌రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి మహేందర్‌రెడ్డి, వెంకుగారి శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



సంతోష్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల తాజామాజీ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన లయన్స్ క్లబ్ 320డి రీజియన్ సమావేశానికి హాజరైన ఎన్‌సి. రాజమౌళి మాట్లాడుతూ లయన్ గోలి సంతోష్ వ్యాపారంలో రాణిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.
అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న లయన్స్ క్లబ్‌సభ్యులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్టిక్ 320డి గవర్నర్ నగేష్ పంపాటితో పాటు లయన్స్‌క్లబ్‌సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.